సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,18 డిశంబర్ 2023



# ఎమ్మెల్సీ సాబ్జికి కన్నీటి వీడ్కోలు - అధికార లాంఛనాలతో అంత్యక్రియలు





### కన్నీరు మున్నీరయిన ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక సంఘాలు

**ఏలూరు, మేజర్ న్యూస్:**అకాల మరణం చెందిన శాసనమండలి సభ్యులు షేక్ సాబ్జి అంత్యక్రియలు ఏలూరులో ఆదివారం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, ప్రజా ప్రతినిధుల,అధికారుల కన్నీటి వీడ్కోలు మధ్యరాష్ట్ర ప్రభుత్వా లాంఛనాలతో ముగిశాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల నుండి సిపిఎం నాయకులు, ఎమ్మెల్సీలు, కార్మికకర్షణ సంఘాల నాయకులు,యుటిఎఫ్ నేతలు సాబ్జిభౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. పోలీసులు గౌరవ వందనంతో తుపాకులు పేల్చి, సెల్యూట్ చేసి, ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులతో పాటు, బంధువులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు కడసారి సాబ్జికి కన్నీటి వీడ్కోలు పలికారు.కాగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ సాబ్జీ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు .

స్థానిక ఇండోర్ స్టేడియంలో ఆదివారం దివంగత షేక్ సాబ్జి భౌతిక కాయంపై పుష్పగుచ్చాలు వుంచి జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి,జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి,ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కె ఖజావలి ,ఏలూరు తహశీల్దార్ బి . సోమశేఖర్ నివాళులర్పించారు. ప్రజా ప్రతినిధులు ఆళ్ళ నాని, కొటారు అబ్బయ్య చౌదరి, షేక్ నూర్జహాన్ పెదబాబు, కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్సీలు కే లక్ష్మణరావు, ఐ., మాజీ పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ విటపు బాలసుబ్రమణ్యం తదితర అనేకమంది నాయకులు సాబ్జికి కన్నీటి వీడ్కోలు పలికారు.

# అభివృద్ధికి అందరూ కలిసిరావాలి



### -రాజకీయ వైరుధ్యంతో అడ్డుకోకూడదు
### ప్రతిపక్షాల వైఖరిపై డిప్యూటీ సీఎం 'కొట్టు'

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** అధికార పక్షమైనా,ప్రతిపక్షమైనా,ఏ పక్షం అయినా,ఆ ప్రాంత అభివృద్ధి గురించి ఆలోచించాలని, అభివృద్ధి చేసే వారిని ప్రోత్సహించాలని తాడేపల్లిగూడెం శాసన సభ్యులు,రాష్ట్రఉపముఖ్యమంత్రికొట్టు సత్యనారా యణ పేర్కొన్నారు. రాజకీయాన్ని, అభివృద్ధిని కలిపి చూడకూడదు అని వేర్వేరుగా చూడాలని,రాజకీయవైరుధ్యంతో అభివృద్ధిని అడ్డుకోవాలను కోవడం ఆ ప్రాంతానికి అన్యాయం చేయడమేనని స్పష్టం చేశారు. తనకు ముందు ఎమ్మెల్యేలుగా చేసిన వారు గాని తన తర్వాత ఎమ్మెల్యేలుగా చేసిన వారు గాని ఏనాడైనా, ఎప్పుడైనా ఇంత అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. తాను అభివృద్ధి చేస్తుంటే తనకు పేరు వస్తుందని ఉద్దేశంతో చూసి ఓర్వలేక అభివృద్ధిని అడ్డుకోవాలని ప్రతిపక్షనాయకులుమన నియోజక వర్గంలో ఉండడం మన దౌర్భాగ్యం అని ప్రతిపక్ష పార్టీల నాయకులపై ధ్వజమెత్తారు. తాడేపల్లి గూడెంకు అదనపు జిల్లా కోర్టు తీసుకురావడం పట్లబార్ అసోసియేషన్ తరపున పలువురు న్యాయ వాదులు మంత్రి కొట్టును కలిసి పుష్పగుచ్ఛం అంద జేసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ప్రతిపక్షాలు సహకరించకపోగా అడ్డుకోవాలని ప్రయత్నిస్తుండడం పట్ల తీవ్ర స్థాయిలో ఖండించారు. అదనపు జిల్లా కోర్టు తీసుకురావడం వెనుక ఎంతో శ్రమ ఉందని పేర్కొన్నారు. ఇది తాడేపల్లిగూడెం చరిత్రలో మరో మైలురాయిగా నిలిచిపోతుంది అన్నారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు అధికారంలో ఉండగా వాళ్లకి ఏమీ చేయడం చేతకాదుగాని అధికారంలో ఉన్నతాముచేస్తుంటే సహకరించకపోగా ముందే అపశకునాలు పలుకుతారని విమర్శించారు. గత ప్రభుత్వంలో తాడేపల్లిగూడెంకు జిల్లా ఆసుపత్రి రావాల్సి ఉందని, అయితే అప్పటి నాయకులు అసమర్థతతో అది తణుకు వెళ్ళిపోయింది అన్నారు. ఇలాంటి ప్రతిపక్ష పార్టీలు ఉండడం తాడేపల్లిగూడెం దురదృష్టం అన్నారు.తనలాగావిజన్‌ఉన్న నాయకులు కాకుండా దూరదృష్టిలేని ప్రతిపక్ష నాయకులు ఇక్కడ ఉండడందురదృష్టకం మన్నారు.అధికారపక్షమైనా ప్రతిపక్షమైనాఆ ప్రాంతంఅభివృద్ధిగురించి ఆలోచించాలని ఆయన సూచించారు.ప్రస్తుత ప్రతిపక్ష నాయకులు వారు పార్టీలు అధికారంలో ఉండగా పట్టించుకోకుండా ఇప్పుడు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. అడ్డదారుల్లో అక్రమసంపాదనలతో నోరు కొవ్వెక్కి నట్లు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మిలటరీ కాలనీ, గణేష్ నగర్ వంటి ప్రాంతాలకు రక్షిత మంచినీళ్లు సరఫరా చేసేలా ఏపీనిట్ కు ఎదురుగా 1000కిలో లీటర్ల కెపాసిటీతో కొత్త రిజర్వాయర్ నిర్మాణం చేస్తున్నామన్నారు. తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొవ్వూరి అప్పిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు మాకా శ్రీనివాస్, బండారు మనోహర్, అద్దంకి విజయరత్నం,రామగాని సోమేశ్వ రరావు,బాయిశెట్టిప్రసాద్, మానుకొండ గోపాలరావు, యడవల్లి మణికంఠ తేజ తదితరులు ఉన్నారు.



# పాలనలో వైసీపీ పూర్తిగా విఫలం

**బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ధ్వజం**

**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** స్థానిక అడబాల గార్డెన్స్ కల్యాణ మండపంలో బిజెపి జిల్లా పోలింగ్ బూత్ అధ్యక్షులు, శక్తీ కేంద్ర ప్రముఖులతో సంస్థాగత నిర్మాణం, గత 9ఏళ్ల నుండి మోదీ ప్రభుత్వం భారతదేశాన్ని అభివృద్ధికి మోదీ ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లటంతో పాటు వైసీపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేకవిధానాలపైచేపట్టవలసిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేయడానికి రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తాను పాలకొల్లు వచ్చానని అన్నారు, వైసిపి ప్రభుత్వం నాలుగున్నరసంవత్సరాల్లో కేంద్ర పథకాలలో రాష్ట్రం ఇవ్వవలసిన వాటాను జాప్యం చేసి పనులు ముందుకు సాగనివ్వకుండా చేశాయని ఆమె అన్నారు. జాతీయ రహదారి 216 కత్తిపూడి నుండి ఒంగోలు వరకు బైపాస్ నిర్మాణం, రూ 316 కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేపట్టిందని అలాగే ఉభయ గోదావరి జిల్లాలలో కలుపుతూ 400 కోట్ల రూపాయలతో అమృత స్టేషన్, రైల్వే డబుల్ లైన్స్, కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ కు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75శాతం నిధులు మంజూరు చేస్తే 25శాతం రాష్ట్రప్రభుత్వం వాటా ఇవ్వనందున పనులు ముందుకు సాగడం లేదని అన్నారు, తాడేపల్లిగూడెంలోనేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్థాపించింది బిజెపిఅని,అలాగే పశ్చిమగోదావరి జిల్లా ఆక్వా రైతులకు సౌకర్యవంతంగా సరిపల్లెలో ఆక్వా యూనివర్సిటీ కొరకు రూ 330 కోట్లు మంజూరు చేసిందని, భీమవరం, నరసాపురం, రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది కేంద్ర ప్రభుత్వంఅనిపురందేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా తెలిపారు, విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రాన్ని ప్రత్యేక ప్యాకేజీ అడిగారు తప్ప హొదా అడగలేదనిఆమెఅన్నారు,ఈకార్యక్రమంలో బిజెపిరాష్ట్ర ప్రధాన కార్యదర్శిసాయి కాశీ విశ్వనాథరాజు, రాష్ట్ర కార్యదర్శి భూపతి రాజు వర్మ, జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, పార్టీ నాయకుడు కబర్ధి,జిల్లా,పట్టణ,గ్రామస్థాయినాయకులు పాల్గొన్నారు.

## 6,7,8 ఫారాలు 99 వేల 826 ఫారాలు పరిశీలన పూర్తి

**- 22,23 తేదీలలో ఎన్నికల కమిషన్ అధికారులతో సమీక్ష**




**ఏలూరు,మేజర్‌న్యూస్:** విజయవాడలో ఈనెల 22 ,23 తేదీల్లోజిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా ఎస్పీ లతో ఎలక్షన్ కమిషన్ సభ్యులు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ,ఎన్నికల నిర్వహణ అంశాలపైప్రత్యేకసమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ,ఎన్నికల నిర్వహణ కోసం ఏలూరు జిల్లా వివరాలను క్రోడీకరించి విజయవాడలో జరిగే సమీక్ష సమావేశంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కొరకు ముందస్తుగా ఆదివారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశమందిరంలో ఇఆర్‌వోలు, ఏఇఆర్‌వోలు,తహసీల్దార్లలతోనిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు.జిల్లాలో అక్టోబరు 28 నుంచి డిశంబరు 9వ తేదీ వరకు ఫారం-6,7,8 ద్వారా లక్షా 26 వేల 681 ధరఖాస్తులు రాగా ఇంతవరకు 99 వేల 826 పరిష్కరించడంజరిగిందనిమరో26వేల 836 పరిష్కరించవలసి వుందన్నారు. వీటిలో ఫారం-6 కింద 9,072, ఫారం-7 కింద 13,332, ఫారం-8 కింద 4,432 పరిష్కరించవలసియున్నాయన్నారు. వీటిని ఈనెల 18వ తేదీలోపు పరిష్కరించాలని ఆదేశించడం జరిగిందన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు పూర్తికాని 17 సంవత్సరాలు నిండిన ప్రొస్పెక్టు ఓటర్లు తమ పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందని వాటిని పరిశీలించిన పిమ్మట వారి వయస్సు జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబరు మాసాలలో ఎప్పుడైతే 18 సంవత్సరాలు నిండుతాయో వారిని ఓటరుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించే వరకు ఓటర్ల జాబితాలో తొలగింపులు, మార్పులకు అవకాశం ఉంటుందన్నారు. 2024 జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించనప్పటికీఎన్నికల నామినేషన్ తేది వరకు ఓటర్లుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, వీటిని సప్లమెంట్ ఓటర్ల జాబితాకింద ప్రకటించడం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు , అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ,ఇ ఆర్ వో లైన సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్,ఆర్డీవోలు ఏ.అద్దయ్య జడ్పీ సీఈవో కే.సుబ్బారావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సత్యనారాయణ,బాబ్జి,గీతాంజలిఆయానియోజకవర్గాల ఏఈఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు టిడిపి నేతల ఆర్థిక సహాయం



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ఇటీవల ఆత్మహత్యలకు పాల్పడిన వారి కుటుంబాలను టిడిపి నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ముదినేపల్లి మండలం విశ్వనాద్రిపాలెంకు చెందిన పరసా మాతనాగబాబు , అనూష కుటుంబ సభ్యులను కైకలూరు నియోజకవర్గం టిడిపి నాయకులు బికేఎం చారిటబుల్ ట్రస్ట్ నుండి బికేఎం నాని, జడ్పిటిసి మాజీ సభ్యురాలు విజయలక్ష్మి పరామర్శించి 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలం ప్రధాన కార్యదర్శి బొంగు రవికుమార్ , నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దావు నాగరాజు , పరసా ఏడుకొండలు , నున్న సుబ్రహ్మణ్యం , నాగేశ్వరరావు , రాంబాబు , దాసరి శ్రీను , వెంకన్న , నాంచారయ్య , చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి,జనసేన కూటమి అధికారం కోసం ప్రజల ఎదురుచూపులు.. ఎమ్మెల్యే నిమ్మల

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**రాష్ట్రంలోనిఅన్నివర్గాల ప్రజలు టిడిపి,జనసేన కూటమి అధికారంలోకి ఎప్పుడు వస్తుందా అని ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన కార్యాలయంలో బుధవారం రాత్రి పాలకొల్లు నియోజకవర్గంలో టిడిపి జనసేన కూటమి భవిష్యత్ కార్యక్రమం వంద శాతం పూర్తిచేసిన బూత్ కమిటీ కన్వీనర్లను ఆయన అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలన ఎప్పుడు పోతుందా మా కష్టాలు ఎప్పుడు తీరుతాయని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి వెళుతుంటే ప్రజలు మహిళలు పేదల నుంచి స్పందన కనిపిస్తుంది అన్నారు. టిడిపి జనసేన కూటమి అధికారంలోకి వస్తే భవిష్యత్తు గ్యారంటీగా ఒకఇంట్లో 18సంవత్సరాలు నిండిన మహిళలకు ఏడాదికి రూ 18వేలు చొప్పున, చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ఏడాదికి రూ 15వేలు, నిరుద్యోగులకు ఉద్యోగవకాశం, వచ్చేవరకు నెలకు రూ 3వేలు, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణంవంటివి అమలు జరుగుతాయని ఇలా ఐదేళ్లపాటు ఎంతలబ్ధిచేకూరుతుందోననిఎదురు చూస్తున్నారన్నారు. నియోజకవర్గం మొత్తం మీద 69 వేల ఇళ్ళు ఉండగా ఇప్పటి వరకు 39,217 ఇళ్లకు బాండ్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.



190 బూత్ లకుగాను తొలి విడతగా 14, ప్రస్తుతం 22 కలిపి మొత్తంగా 36 బూత్‌ల్లో నూటికి నూరు శాతం పూర్తయిందన్నారు. బూత్ కన్వీనర్లతోపాటు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే రామానాయుడు కృతజ్ఞతలు వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఆరిమిల్లి శ్రీనివాస్,చిట్టూరి సీతరామాంజనేయులు,మల్లంపల్లిపకీర్ బాబు,పాల పర్తి మాధవరావు, అశోక్ ధర్మవరపు, చింత సత్తిబాబు, శ్రీనివాస్ నారిన,రామకృష్ణగుంటూరు,వివి సత్యనారాయణమూర్తి,తానంకి వెంకట కృష్ణారావు, మోక్ష గణపతి,చల్లా నరేంద్ర,లను ఎమ్మెల్యే రామానాయుడు శాలువా కప్పి సత్కరించి అభినందించారు.

# వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం

**టీ. నర్సాపురం,మేజర్ న్యూస్:** గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీఅన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో గల ద్వాదశ జ్యోతిర్లింగ నాగేశ్వర స్వామి వారి ఉప ఆలయంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం.భక్తులు సహకారంతో ఆదివారం అంగ రంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్.రమేష్ రాజు లక్ష్మీ సౌజన్య దంపతులు చే రంగాపురం బ్రహ్మశ్రీ కార్తిక శర్మ ఆధ్వర్యంలో కళ్యాణ కార్యక్రమం పూర్తి చేశారు.వచ్చిన భక్తులకి ఆలయ అర్చకులు రంగనాథ శర్మ వినయ్ శర్మలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు. పసుమర్తి రాము, పర్వతనేని మురళి లు మాట్లాడుతూ శివాలయం ప్రాంగణంలో దాతల సహకారంతో శ్రీ నాగేశ్వర స్వామి వారి ఉప ఆలయం లో గల వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహాలకుకళ్యాణంగత 15 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని ఈ ఆలయం నిర్మించిన దగ్గర నుంచి తెల్లవారితే సుబ్రహ్మణ్య స్వామి షష్టి అనగా స్వామివారి కళ్యాణం. షష్టి రోజున అక్కడ అన్నప్రసాద వితరణ నిర్వహించటం ఆనువాయితీ అయినదని వివరించారు.స్వామి వారి కళ్యాణం తిలకించడానికి ఆలయ, ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు అధిక సంఖ్యలో మహిళా భక్తులు హాజరయ్యారు.




# బీసీల సంక్షేమమే తెదేపా ధ్యేయం



### - రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఆంద్రాజు శ్రీనివాసరావు

**కలిదిండి,మేజర్‌న్యూస్ :** కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు .ఆధ్వర్యంలో,.. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమ కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీ ఓట్లతో గద్దెనెక్కిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బీసీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని తెలిపారు. 56బిసి కార్పోరేషన్లు ఏర్పాటు చేసి ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఒక్క రూపాయి నిధులు విడుదల చేయకుండా కాలక్షేపంచేశారని అన్నారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే బీసీల రక్షణ చట్టం ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న బీసీలందరకు న్యాయం జరుగుతుందని తెలిపారు. గతంలో అంబేద్కర్ విదేశీ విద్య ద్వారా రాష్ట్రంలో సుమారు 5000 మంది బీసీ విద్యార్థులకు విదేశీ ఉన్నత విద్య ద్వారా చదువుకునే అవకాశం కల్పించినఘనతనారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో బీసీ సామాజిక వర్గం అంతా తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ తిరుమలశెట్టి ఈశ్వర పరశురాముడు, తెలుగుదేశం పార్టీ నాయకులు మోకా వెంకటరమణ . అంద్రాజు దుర్గాప్రసాద్. కోపనాతి వీర్ల వెంకయ్య. నడకుదిటి వీరాంజనేయులు అంద్రాజు పరమేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కూనపరెడ్డి కన్వెన్షన్ ప్రారంభంలో ముదునూరి,కొత్తపల్లి




**నర్సాపురం,మేజర్ న్యూస్ :** స్థానిక మొగల్తూరు రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసినశ్రీకూనపరెడ్డికన్వెన్షన్‌హాలు ఆదివారంప్రారంభించారు. కూనప రెడ్డి ప్రసాద్ దంపతులుప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, పులపర్తి సత్యనారాయణ, కాసా సత్యనారాయణ పలువురు పట్టణ ప్రముఖులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

### లక్ష్మణేశ్వరంలో చాగంటి దంపతులు ప్రత్యేక పూజలు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా లక్ష్మణేశ్వరం గ్రామంలో ఉన్న శ్రీదుర్గా లక్ష్మణేశ్వర స్వామి ఆలయంవద్దచాగంటి మురళీకృష్ణ దంపతులు,ఆయన సోదరులు చాగంటి పార్థసారధి దంపతులచే నూతనంగా నిర్మించిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ శిఖర ప్రతిష్టకళ్యాణమహెూత్సవంఘనంగానిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅతిథులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాబ్జి మృతి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలకు తీరని లోటు




**ఏలూరు, మేజర్ న్యూస్:** ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ఉద్యమాల నేత ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. ఆదివారం ఉదయం శ్రీనివాసరావు, ఎం ఎల్ సి లు కె లక్ష్మణరావు, ఐ. వెంకటేశ్వరరావు లతో కలిసి ఏలూరులో యు టి ఎఫ్ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ సాబ్జీ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు, మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ఉద్యమాలకు సాబ్జీ మృతి తీరని లోటు అని అన్నారు. సాబ్జీ నిత్యం శాసనమండలిలో ఉద్యోగులు కార్మికులు ప్రజల సమస్యలపై ప్రశ్నించారని గుర్తు చేసుకున్నారు ఉపాధ్యాయ ఉద్యమం నుండి ఎన్నికైన సాబ్జీ చిన్న వయసులోనే ఎంఎల్సి గా ఎన్నికయ్యారని తెలిపారు. సాబ్జీ మృతికి సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కె లక్ష్మణరావు, ఐ. వెంకటేశ్వర రావులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, వై వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఏ రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. కిషోర్, తెల్లం రామకృష్ణ, ఆర్. లింగరాజు, డివిఎస్‌డి ప్రసాద్, ఎం నాగమణి, జి రాజు పాల్గొన్నారు.

# అంగన్వాడి విషయంలో ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి




**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్ :** అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని అంగన్వాడి కార్యకర్తలు పేర్కొన్నారు. సమ్మెలో భాగంగా ఆదివారం కూడా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ గత ఆరు రోజుల నుండి అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న, సమ్మె న్యాయపరమైందని అభిప్రాయం వ్యక్తం చేశారు. తమ డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలు కొట్టి వార్డు ,సచివాలయాల సిబ్బందితో పనిచేయించడం దుర్మార్గమైన పనిగా అభివర్ణించారు. అదే విధంగా మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడిలుగా రూపాంతరం చెందాలని, కనీస వేతనం 26,000, పి ఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ, యాప్ ల భారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర గౌడ సంఘం రద్దు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర గౌడ సంఘ కార్యవర్గాన్ని రద్దు చేస్తూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు అడహాక్ కమిటీని నియమించారు. ఏలూరులో జరిగిన సమావేశంలో వివిధ జిల్లాలకు చెందిన గౌడ సంఘం నేతలు పాల్గొన్నారు. ప్రస్తుతం ఏలూరుకు చెందిన చలమోలు అశోక్ గౌడ్ తాత్కాలిక అధ్యక్షులుగా ఉన్న గౌడ సంఘాన్ని రాష్ట్ర గౌడ సంఘం ఛైర్మన్ జోగి రమేష్ ఆదేశాల మేరకు రద్దు చేస్తున్నట్లు ప్రతినిధులు పేర్కొన్నారు. నూతన కమిటీని ఎన్నుకునేం తవరకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చలపాటి వేంకటేశ్వరరావు అడహాక్ కమిటీకి కన్వీనర్ గా వ్యవహరిస్తారని ప్రతినిధులు ప్రకటించారు. అలాగే కో కన్వీనర్లుగా మట్టా వీరబాబు, తాతా కృష్ణారావు, మట్టా లక్ష్మీ, అనుమోలు ఏడుకొండలు, దాసరి ప్రసాద్, మట్టా రామాశంకర్, మాదు గంగాధరరావు, యార్లగడ్డ గోవర్ధనరావు, పరసా ఏడుకొండలు, బుడ్డిగ రాము, వీరంకి రామచంద్రరావులు వ్యవహరిస్తారు.

# చింతలపూడిపై ఎందుకు నిర్లక్ష్యం!?

## - ఎమ్మెల్యేపై చిన్నం రామకోటయ్య విమర్శ





**నూజివీడు,మేజర్న్యూస్ :**లక్షలఎకరాలకుసాగునీరుఅందించే చింతల పూడి ఎత్తిపోతల పథకంపై స్థానిక శాసనసభ్యులకు శ్రద్ధ ఏదని నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య ప్రశ్నించారు. ఆదివారం సాయంత్రం చాట్రాయి గ్రామంలోని తన నివాసంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ . దివంగత నేత స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం కార్యక్రమాన్ని ప్రారంభించారని దానిని చంద్రబాబు నాయుడు కాలంలో మరింత పెంచి పేజ్ టూ పేరుతో భూములు సేకరించి కాలువలు తవ్వారని ఆ తర్వాత ముఖ్యమంత్రిగా వచ్చిన జగన్మోహన్ రెడ్డి కాలంలో పథకంలో ఒక తట్ట మట్టి కూడా తీయలేదన్నారు.ఇటీవల ముఖ్యమంత్రి నూజివీడు వచ్చిన సందర్బంగా లక్షలాది మందితో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభిస్తామని మాట్లాడారని గుర్తు చేశారు. వివిధ పత్రికలలో పతాకశీర్షికతోవార్తా కథనాలు వచ్చాయని పత్రికలను చూపించారు. ముఖ్యమంత్రి గారు నూజివీడు వచ్చి వెళ్లి నెల రోజులు దాటిన దాని మూసేత్తడం లేదన్నారు. మంత్రి గారికి పని ఒత్తిడిలో మరిచిపోతే స్థానికంగా ఉన్న నాయకులు గ్రామాల్లో ఉన్న నాయకులు ముఖ్యమంత్రి గారి కి గుర్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరు గుర్తు చేసిన దాఖలాలు లేవన్నారు. అందుకే తాము జగనన్నకు గుర్తు చేస్తామని కార్యక్రమాన్ని ప్రారంభించి ఈనెల 21వ తేదీన సూరంపాలెం నుంచి చీపురుగూడెం వరకుకాలవపై ప్రత్యేకమైన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక రైతులు ప్రజలు కార్యక్రమానికి మద్దతు నివాళి అన్నారు. ప్రభుత్వం వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపు ప్రభుత్వం చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేస్తే తాను ఎమ్మెల్యేగా పోటీ చేయడం మానేస్తానన్నారు.తాను ఎంఎల్ఏ గా పోటీ చేయాలనుకునేది ప్రజా సమస్యలను చట్టసభలో ప్రస్తావించడానికే అన్నారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ఎంత పర్సెంట్ చేశామో అంత పర్సెంట్ ఇంత పర్సెంట్ చేశామని ప్రచారం చేసుకుంటున్నారు కానీ చింతలపూడి ఎత్తిపోతల పథకం లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేది వందలాది గ్రామాలకు అవసరమైన పథకాన్ని ఎందుకు కన్నెత్తి చూడడం లేదు అన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించనప్పుడు రానున్న ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు వారికి లేదని నీ ఓటు కోసం వచ్చే వారిని ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తయ్యే వరకు ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలు చేస్తూ ప్రజలకుఅండగా నిలుస్తానన్నారు. కార్యక్రమంలో చాట్రాయి మాజీ సర్పంచ్ కే జోషి చిన్నంపేట మాజీ సర్పంచ్ కునికేరి నాగమల్లేశ్వరరావు చీపురుగూడెం మాజీ ఎంపీటీసీ మేకల చందు చిన్నంపేట మాజీ ఎంపీటీసీ కలపాల రమేష్ నరసింహారావు పాలెం మాజీ ఎంపీటీసీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడ్కో గృహాలను సందర్శించిన పురందరేశ్వరి



పాలకొల్లు, మేజర్ న్యూస్: స్థానిక టీడ్కో గృహాల వద్దకు ఆంధ్ర రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి ఆదివారం సందర్శించారు, నివాసిత మహిళలను ఆమె బాగోగులు అడిగి తెలుసుకున్నారు, మహిళలు చెప్పిన మాటలు విన్న ఆమె స్పందిస్తూ వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గృహ సముదాయంలో నివసించే వారికి మంచినీరు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాలు అందించలేకపోవడం దురదృష్టం అన్నారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గృహ సముదాయాలకు కేంద్ర ఇవ్వవలసిన పూర్తి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వానికి జమ చేసిందని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన వాటా ఇవ్వకుండా అసంపూర్తిగా గృహాలు నిర్మించడం వైసిపి పార్టీ పతనానికి నాందని ఆమె అన్నారు, ప్రధానమంత్రి పేద కుటుంబాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, త్వరితగతిని మిగిలిన పనులు అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు, సమస్యలపై ఎవరైనా ప్రశ్నిస్తుంటే వారిపై వైసీపీ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో శ్రీనివాసరాజు, జక్కంపూడి కుమార్, రావూరి సుధా, ఎర్రం శెట్టి పద్మారావు, కపర్ది తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై కత్తితో దాడి

**ఉంగుటూరు, మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలంలోని చేబ్రోలుకు చెందిన ధనకొండ వరలక్ష్మి అనే45 సంవత్సరాల మహిళ వ్యవసాయ పొలంలో వరి నాటులు నాటుతుండగా నారాయణపురం ఎన్టీఆర్ కాలనీ చెందిన బోడి గట్ల భీమయ్య అనే వ్యక్తి కత్తితో దాడి చేశాడు. దీనితో హుటాహుటిన ఆమెను 108 వాహనంలో ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.భర్త మృతి చెంది ఒంటరిగా జీవిస్తున్న వరలక్ష్మి కొంతకాలంగా భీమయ్యతో సన్నిహిత సంబంధం కారణమని సమాచారం.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## సుబ్రహ్మణ్యేశ్వరుడి కావిడి మహోత్సవం



**ద్వారకాతిరుమల మేజర్ న్యూస్:** శ్రీవారి ఆలయానికి ఉప ఆలయమైన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి మహోత్సవాలు సందర్భముగా 3వ రోజు కావిడ ఉత్సవం అత్యంత వైభవముగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, నిత్యో పాసన, పూజలు కార్యక్రమాలను ఆలయ పూజారి రాము నిర్వహించారు.అనంతరం గ్రామ పురవీధులలో స్వామివారి కామిడి ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పాల కావిడ మూసి మంత్రముగ్ధులయ్యారు.గ్రామ ప్రజలు హారతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## అంగన్వాడి కేంద్రం తాళాలు పగలగొట్టేందుకు సిబ్బంది ప్రయత్నం ..అడ్డుకున్న స్థానికులు

**మొగల్తూర్, మేజర్ న్యూస్ :** మండలంలోనికాళీపట్నం తూర్పు పంచాయతీ అంగన్వాడీ కేంద్రం తాళాలను ఎంపీడీవో ఆదేశాల మేరకు పగలగొడుతున్నామని సిబ్బంది తెలిపారు. గ్రామంలో మూడు అంగన్వాడి కేంద్రాలు ఉండగా రెండు కేంద్రాలు తాళాలు పగలకొట్టేందుకు మహిళా కానిస్టేబుల్, మత్స్యశాఖ సిబ్బంది ఆదివారం సాయంత్రం ఎవరు లేని సమయంలో వచ్చి తాళాలు పగలగొట్టేందుకు యత్నించారు. దీనిని గమనించిన స్థానికులు,చిన్నారుల తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రం టీచర్ లేకుండా తాళాలు ఎందుకు పగలకొడుతున్నారని ప్రశ్నించారు. దీంతో తాము ఎంపీడీవో ఆదేశాల మేరకు తాళాలు పాలకొడుతున్నామని తెలిపారు. సమాచారం అందుకున్న అంగన్వాడీ టీచర్ లు సంఘటన ప్రాంతం చేరుకుని తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నామని ప్రీ స్కూల్ పిల్లలకు మినహా బాలింతలకు,గర్భిణీలకు మిగిలిన వారికి పౌష్టికాహారం అందించి తమ దీక్ష చేస్తున్నామని తమకు సహకరించకుండా అడ్డు తగలడం దారుణమని అంగన్వాడి కేంద్ర సిబ్బంది తెలిపారు. వీరికి స్థానికులు అండగా ఉండటంతో అధికారులువెను తిరిగారు.

## శాఖాహార ప్రాముఖ్యతపై ర్యాలీ



**పెనుమంట్ర,మేజర్న్యూస్:** పెనుమంట్ర గ్రామంలో భూపతిరాజు శ్రీనివాసరాజు సాయిగీత దంతులచే నిర్మించబడిన జగద్గురు డా.బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ధ్యానమందిరం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా పెనుమంట్ర గ్రామంలో మహాకరుణ శాకాహార ర్యాలీ నిర్వహించారు, ఈ ర్యాలీ లో శాకాహార ప్రాముఖ్యత ను తెలుపుతూ కరపత్రాలు పంచుతూ ప్లకార్డులు ప్రదర్శన శాకాహార నినాదాలతో పెనమంట్ర, సాంబయ్యచెర్వుగట్టు, బ్రహ్మణచెర్వు గ్రామాల్లో వీధులగుండా జరిపారు, ఈ ర్యాలీని పెనుమంట్ర శివాలయం వద్ద ప.గో.జిల్లా పి ఎస్ ఎస్ ఎం అధ్యక్షులు రుద్రరాజు పెద్దివర్మ జెండా ఊపి ప్రారంభించారు ఈ ర్యాలీ లో శ్రీ శ్రీనివాస స్పిరిచ్యువల్ సైన్సు అకాడమి కో- ఛైర్మన్ డా.బలరామ్ ప్రతాప్ కుమార్, కె.వి.ఎస్ వాస్ , సుబ్రహ్మణ్యం, సురేష్ కె.మోహన్ , ఎస్.గోవిందు జిల్లా కో ఆర్డినేటర్ కె.వి.డి.ప్రసాద్ తో పిరమిడ్ మాస్టర్లు, ధ్యానమిత్రులు, అహింసావాదులు, జంతుప్రేమికులు పాల్గొన్నారు, మధ్యాహ్నం పిరమిడ్ వద్ద జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో పెనుమంట్ర సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక పాల్గొని జ్ఞాన సందేశం ఇచ్చారు, తదుపరి సంగీత నాదధ్యానం, చిన్నారులచే కోలాట నృత్యప్రదర్శనలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అత్యద్భుతంగా నిర్వహించారు.

## వసంత నగర్ కాలనీ ప్రజలకు తీరని కష్టాలు

### పట్టించుకోని అధికారులు నాయకులు





**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** గ్రామంలోని వసంత నగర్ కాలనీ ప్రజలకు తీరని కష్టాలు సుమారు 500 ఇల్లు 1500 మంది జనాభా గల కాలనీకి తాగునీటి బోరు ఒకటే అవడంతో మంచినీరు సరిపోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకోని పాలకులు, నాయకులు,ఎలక్షన్స్ వస్తే ఓట్లకు వస్తారు కానీ కాలనీ ప్రజలు కష్టాలను పట్టించుకోరు అంటున్నారు వసంత నగర్ కాలనీ వాసులు గ్రామపంచాయతీకి చెత్త వాహనాలు కరువై చెత్త పేరుకుపోయి ఆ చెత్త కుప్పలపై పందులు పదుల సంఖ్యలో చేరుకుని చెత్తను రోడ్లపై నెట్ వేయడంతో డ్రైనేజీలు లేక రోడ్లపై మురుగునీరు పారుతుంది.దీనివలన పిసిపిల్లలు, వృద్ధులు, ప్రజలు, అనారోగ్యానికి గురవుతున్నారని కానీవాసులు ఎన్నిసార్లు అధికారులకు, నాయకులకు, మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే లేడని వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు వీటిపై చర్యలు తీసుకోని త్రాగునీరు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# సాబ్జి ఆశయాలు కొనసాగిస్తాం




**ఏలూరు,మేజర్న్యూస్:** ఎమ్మెల్సీ షేక్.సాబ్జి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, వారి ఆశయాలను కొనసాగించడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సంతాప సభలో వక్తలు పిలుపునిచ్చారు.గత రెండు రోజుల క్రితం కారు ప్రమాదంలో మృతి చెందిన షేక్ సాబ్జి భౌతికకాయాన్ని జిల్లా పరిషత్తు గ్రౌండ్ లో సందర్శనార్థం ఉంచారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సంతాప సభ ఏలూరు జిల్లా గౌరవ అధ్యక్షులు శ్యాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సంతాప సభలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ తన ఉద్యోగ జీవితం ప్రారంభం నుండి ఇప్పటివరకు నిరంతరం అభ్యుదయ ఉద్యమాల తోటే తన జీవితాన్ని గడిపారని, చివరి క్షణంలో కూడా అంగన్వాడి ఉద్యమానికి మద్దతు ప్రకటిస్తూ వెళ్లి కారు ప్రమాదంలో మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ ఎలాంటి సమస్య వచ్చినా , అక్కడ తను నిలబడి ఆ సమస్య పరిష్కరించే పని చేస్తారని కొనియాడారు .యుటిఎఫ్ నిబద్ధత, నిస్వార్థం ఉపాధ్యాయులకు సమస్యల పరిష్కారంలో పోరాట తత్వాన్ని ముందుకు తీసుకెళ్లడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలని తెలిపారు.. ఒక ఉపాధ్యాయ ఉద్యమానికే కాకుండా ప్రజాతంత్ర ఉద్యమాలకు, ప్రజా పోరాటాలకి నిరంతరం అండగా నిలిచే వారిని తెలిపారు. ఒక పశ్చిమగోదావరి జిల్లాకే కాకుండా రాష్ట్రం మొత్తానికి నాయకుడిగా ఎదగడంలో. ఆయన కృషి ఆదర్శంగా ఉందని తెలిపారు. రైతాంగ సమస్య అయినా ,ఉపాధ్యాయ సమస్యలైనా ,అంగన్వాడి సమస్య అయినా ఎలాంటి సమస్య అయినా పూర్తిస్థాయిలో స్టడీ చేసి ఆ సమస్యకు పరిష్కారాన్ని కనుగొనడం కోసం నిరంతరం కృషి చేసే వారిని తెలిపారు. ఖబడ్దార్ పాలకుల్లారా సిపిఎస్ రద్దు చేస్తావా గద్దె దిగుతారా అనే నినాదాన్ని ఇచ్చి, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడంలో క్రియాశీలక పాత్ర వహించారు. పాత పెన్షన్ సాధించటమే వారికి నిజమైన నివాళి అని తెలిపారు .కెఎస్ లక్ష్మణరావు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కేఎస్ ఎస్ ప్రసాద్, కొమ్మోజు .శ్రీనివాసరావు. కె సురేష్ కుమార్, బీ. లక్ష్మి రాజా, . అరుణ కుమారి, ఎస్పీ మనోహర్ కుమార్, బి.గోపి మూర్తి ,సిఐటియు నాయకులు రవి, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు సుందరయ్య, అంగన్వాడి నాయకురాలు బేబీ రాణి తదితరులు పాల్గొన్నారు ఉదయం జిల్లా పరిషత్తు గ్రౌండ్లో జరిగిన సంతాప కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ గారు ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రమణ్యం, కల్పలతా రెడ్డి ఏలూరు జిల్లా ఆర్డీవో గారు ఖాజావలి స్థానిక పోలీసు ఉన్నతాధికారులు రెవెన్యూ అధికారులు దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, ఎమ్మెల్యే నాని, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, వివిధ ప్రజాసంఘాల నాయకులు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నరసింగరావు వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామారావు ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ మంజుల సీనియర్ నాయకులు పాండురంగ వరప్రసాద్ హెడ్ మాస్టర్ సంఘం నాయకులు శ్రీనివాసరావు, సుధీర్ కుమార్ తో పాటు జిల్లాలో ఉన్న అన్ని స్థాయి అధికారులు ఉద్యోగులు ఉపాధ్యాయులు ఎన్జీవో సంఘ నాయకులు హాజరయ్యారు.

## నూతన ఇంటి పట్టాల లబ్ధిదారులతో సమావేశం

### దూలం నాగేశ్వరరావు ఎమ్మెల్యే





**కైకలూరు, మేజర్ న్యూస్:** అన్ని రకాల వర్గాలకు అన్ని రకాలుగా సముచిత న్యాయం చేస్తూ ఈ ప్రాంతంలో ఉన్నా ప్రతి ఒక్కరికి ఎలాంటి మౌలిక సదుపాయాలకు ఇబ్బంది. కలగ కుండా కైకలూరు పట్టణమును మించినదిగ నిర్మిస్తున్నదే ఈ వైయస్ఆర్ జగనన్న గ్రీన్ విలేజ్ లి లని శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ రోజు వైయస్ఆర్ జగనన్న గ్రీన్ విలేజ్ లో నూతన ఇళ్లపట్టా లబ్ధిదారులతో జరిగిన సమావేశములో పాల్గొని, త్వరితగతిన ఇళ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చెయ్యాలని అలాగే తక్కువ ఖర్చుతో నిర్మాణం చేపట్టాలనుకున్న వారు ఆర్త సంస్థ వారిచే నిర్మాణం చేసుకోవచ్చని తెలియచేసి, ఇప్పటికే రోడ్లను, డ్రైనేజీ కొరకు పనులను కొన్ని కోట్ల రూపాయలతో ప్రారంభించామని ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయి, విద్యుత్ సర్వీసు లు ఉచితంగా ఇస్తున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, షేక్ రఫీ, అబ్దుల్ హమీద్, ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ, తోట మహేష్, కన్నా రమేష్, చొప్పాల రాము, ముక్కెళ్ళ పెద్దిరాజులు, సాన శ్రీనివాసరావు, వైయస్ఆర్ బాషా, ఏఎంసి డైరెక్టర్ ఉండ్రమట్ల యేసు, పిచ్చికల రమ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెగా ఆరోగ్యశ్రీపై అవగాహన కార్యక్రమం

**ఏలూరు, మేజర్న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి సోమవారంవర్చువల్గా ప్రారంభించుచున్న మెగా ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమంలో బాగంగా ఈనెల 18వ తేదీ సోమవారం ఉదయం 10.30 గంటలకు ఏలూరు కలెక్టరేట్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డా.వైఎస్ఆర్ఆరోగ్యశ్రీజిల్లాసమన్వయ కర్త శాఖాధికారి డా. ఐ.రాజీవ్ తెలిపారు. డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ వైద్యఖర్చు 5 లక్షల నుంచి 25 లక్షల వరకు వర్తింప చేసే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు.

# మాలల ఛలో ఢిల్లీకి బయలుదేరిన నాయకులు



**పాలకొల్లు,మేజర్న్యూస్:** ఈ నెల 19న ఎస్సి వర్గీకర్ణకు వ్యతిరేకంగా చలో ఢిల్లీ ప్రోగ్రామంకు 17నఆంధ్రప్రదేశ్,తెలంగాణ నుండి సుమారుగా 400 మంది పివిరావు మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పండు అశోక్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్య వరప్రసాద్ రావు ఆధ్వర్యంలో విజయవాడ నుండి సంక్రాంతి స్పెషల్ ఎక్స్ ప్రెస్ కు బయలుదేరటం జరిగింది.19న ఢిల్లీలజంతర్ మంతర్ నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలవరకు ఎస్సి వర్గీకర్ణకు వ్యతిరేకంగాధర్నా నిర్వహించబడును.అప్పటిముఖ్యమంత్రి నారా. చంద్ర బాబు నాయుడు గారి ప్రభుత్వంలో కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అన్న దమ్ములుగా కలిసిమెలిసి ఉండే మాల,మాదిగలను ఎస్సి వర్గీకరణ పేరుతో దొంగ జిఓ ద్వారా విడగొడితే పి.వి.రావు మాలమహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ పి.వి.రావు పి.వి.రావు మాలమహానాదును స్థాపించి వర్గీకరణ చేయటం వల్ల దళితుల్లో ఉన్న 59 ఉపాకులాలు నష్టపోతాయి అని కాబట్టి వర్గీకరణ చేయకూడదని సుప్రీం కోర్ట్లో పిల్ వేస్తే దేశంలోనే అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్ట్ 2005 నవంబర్ 5 న ఎస్సి వర్గీకరణ చెల్లదు ,ఎస్సి వర్గీకరణ చేయటానికి ఏ రాష్ట్ర ప్రభుత్వానికి అర్హత లేదని తీర్పు ఇస్తే మరుగున పడిన ఎస్సి వర్గీకరణ అంశం మళ్ళీ కేవలం రాజకీయం కోసం తెలంగాణాలో బిజెపి అధికారం చేపట్టా లనేఆలోచనతో ఒక దేశ ప్రధాని నీచమైన ఆలోచనతో మందకృష్ణ మాదిగను అడు పెట్టుకొనిమాదిగలనురెచ్చగొట్టే కార్యక్రమం చేపట్టినారు. ఎస్సి వర్గీకరణకు మద్దతు ఇచ్చిన ఏ పార్టికైనా ,ఏ రాజకీయనాయుకుడుకైనా గతంలో చంద్రబాబునాయుడు కి పట్టిన గతే పడుతుంది అని పి.వి.రావు మాలమహానాడు హెచ్చరిస్తుంది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్యా వరప్రసాద్ రావు, కొర్రపాటి వీరాస్వామి, కోరం.ముసలయ్య, దేవా.రాజేష్ కుమార్, వడ్లపాటి.సురేష్, అయినపర్తి. రాహుల్, జల్లి.శ్రీనివాసరావు, నాతి. శ్రీనివాసరావు,ఇంజేటి.కుమార్ స్వామి,పొన్నమండ. బాలకృష్ణ, గోడి.పెద్దిరాజు,బండి.శ్యామ్ బాబు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మిమల్ల నరసిమహా మౌర్య,తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శీలం స్వరుపా,జాతీయ అధ్యక్షుడు పండు.అశోక్ కుమార్ తదితర ముఖ్యనాయకులు ఢిల్లీలో పాల్గొనటం జరుగుతుంది.

## మహిమకరముగా లూథరన్ పెద్దల క్రిస్మస్ వేడుకలు



**పెనుగొండ,మేజర్న్యూస్:**భట్లమగుటూరు ప్యారిష్ పరిధిలోని లూథరన్ పెద్దల క్రిస్మస్ వేడుకలు మహిమకరముగా జరిగాయి, కాకిలేరు గ్రామ పరిధిలో గల సుబ్బయ్య నాయుడుపేట గ్రామంలో గల ఎపిఫానియ లూథరన్ దేవాలయం నందు భట్లమగుటూరు లూథరన్ సంఘ ప్యారిష్ పరిధిలోని ఏడు సంఘాల పెద్దల క్రిస్మస్ బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు డాక్టర్ నల్లిమిల్లి విజయరాజు నేతృత్వంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్యారిష్ గురు మండల అధ్యక్షులు,రెవరెండ్ కే.డేవిడ్ రాజు పాల్గొని వర్తమానం అందించారు.బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా పెనుగొండ బ్రాంచ్ అధ్యక్షులు గుత్తుల సాల్మన్ దొర మాట్లాడుతూ యేసు క్రీస్తు జననం వెలుగుకు చిహ్నమని అన్నారు. కార్యక్రమంలో పారిష్ డెలిగేట్ సుందరరావు,సిఆర్ పాతగొలుసు ప్రభుదాస్,పిసిసి ఐ.జాన్ లాజర్, తాళ్లూరి ప్రభుదాస్,బాలు ప్రదీప్,ఆనంద్ కుమార్,రత్నరాజు, సుందరపల్లి అరవింద్,కుసమ సందీప్, తదితరులు పాల్గొనగా,ఆయా సంఘాల నుండి వచ్చిన పెద్దలు ప్రవచనాలు చెప్పి,ప్రత్యేక పాటలు ఆలపించగా, ప్రార్థనలతో కార్యక్రమం ముగిసింది.క్రిస్టమస్ ప్రేమవిందు ఆల్టర్నేట్ డెలిగేట్ డాక్టర్ నల్లిమిల్లి విజయరాజు తల్లితండ్రులు కీర్తిశేషులు నల్లిమిల్లి సత్యానందం,జయమణి ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు.

## ఆరోరోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె



**పెదవేగి, మేజర్ న్యూస్:** అంగన్వాడీల సమ్మె ఆరోరోజు ఆదివారం కొనసాగింది న్యాయమైన మా డిమాండ్లను పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తామని అంగన్వాడీలు పేర్కొన్నారు. చేస్తున్న కష్టానికే ప్రతిఫలం అడుగుతున్నాం. అంతే తప్ప మేమేమీ అదనంగా డిమాండ్ చేయడంలేదని అంగన్వాడీలు చెప్తున్నారు. ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ అంత్యక్రియలను పురస్కరించుకుని తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ పెదవేగి మండల అధ్యక్షుడు పి.ప్రసాద్ మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో ఏళ్ళతరబడి నెట్టుకొస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వానికి కనీసం కనికరంలేదన్నారు. అరకొర జీతాలతో కుటుంబాలను పోషించడం కష్టమైనప్పటికీ ఎంతో ఓపిగ్గా, బాధ్యతతో విదులను నిర్వర్తిస్తున్న అంగన్వాడీలకు జీతాలు పెంచకపోగా, పనిభారం మోపడం అన్యాయమని ఆయన చెప్పారు. అంగన్వాడీలు గొంతెమ్మ కోర్కెలేమీ కోరడంలేదని, పనికి తగ్గ వేతనం ఇవ్వమని కోరుతున్నారని, ఇది కూడా చేయకపోగా అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టించడం న్యాయమా... అని ఆయన ప్రశ్నించారు. ఐదేళ్లలోపు చిన్నారుల అలనా, పాలనతో పాటు గర్భవతులు, బాలింతల ఆరోగ్య సంరక్షణ విషయంలో అంగన్వాడీల పాత్ర ఎనలేనిదని, వారి కష్టాన్ని గుర్తించి, న్యాయమైన వారి డిమాండ్లను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అం గన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు బేబీరాణి, కృష్ణవేణి, నిర్మల, త్రివేణి, భార్గవి, సూర్యకుమారి, లావణ్య, యశోద, శ్రావణి, నాగమణి, ఉప, సరోజిని, సుజాత, చిరంజీవి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సాబ్జి మృతికి జనసేన నివాళి

**ఏలూరు, మేజర్ న్యూస్:** తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి పార్థివ దేహాన్ని జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక సమస్య పరిష్కారం కోసం అనేక ఉద్యమాల్లో ఎమ్మెల్సీ షేక్ సాబ్జి భాగస్వామ్యం అయ్యారని, ఆయన మృతి ఉద్యమాలకు తీరని లోటు అని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.